క్లుప్తంగా

దస్తావేజులేఖరుల సంఘం అధ్యక్షుడిగా కిషోర్


ఒగ్గుకిషోర్

షాద్‌నగర్: దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడిగా మూడవ సారి ఒగ్గు కిషోర్ ఎన్నికయ్యారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం ఒగ్గు కిషోర్, మామిడిపల్లి శరత్, బసవరాజులు పోటీ పడ్డారు. ఎన్నికల కమిటీ సభ్యులుగా వెంకటయ్య, వహాబ్ ఖాన్, ఇఫ్తెకార్‌లు వ్యవహరించారు. మొత్తం 42 ఓట్లకు గాను ఒగ్గుకిషోర్‌కు 30 ఓట్లు పోలయ్యాయి. మామిడిపల్లి శరత్‌కు నాలుగు, బసవరాజుకు ఎనిమిది ఓట్లు వచ్చాయి. నూతన అధ్యక్షుడిని పలువురు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దస్తావేజులేఖరుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన గెలుపు కోసం కృషి చేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అంబేడ్కర్ సేన రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ప్రకాశ్



చేవెళ్ల: అంబేడ్కర్ సేన రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా మున్సిపల్ పరిధిలోని దామరగిద్దకు చెందిన బోడ ప్రకాశ్ ఎంపికయ్యారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అంబేడ్కర్ సేన అఖిల భారత కార్యదర్శి రెడ్డిమల్ల శ్రీనివాస్ తన ఎంపికను ప్రకటించి నగరంలోని రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా నిర్వర్తిస్తానన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

సర్దార్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ శ్రీరాంరెడ్డి


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న శ్రీరాంరెడ్డి

షాబాద్: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిర్మలాపూర్‌లో రూ.5 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలోని ప్రతీ వాడకు సీసీ రోడ్లు నిర్మించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందయ్య, వేమారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మల్లేశ్, అన్వర్, నహీద్, షబీర్, బాకర్, తదితరులున్నారు.

జీవాలకు టీకా వేయించండి

డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి


టీకా వేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి

షాబాద్: మూగ జీవాల ఆరోగ్యంపై రైతులు తగిన జాగ్రతలు తీసుకోవాలని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని రేగడిదోస్వాడలో మూగ జీవాలకు చిటుకు వ్యాధి నివారణ టీకా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవాలకు వ్యాధి నివారణ టీకా తప్పక వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శ్రీనివాస్, బాల్‌రాజ్, తదితరులున్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన అవసరం


విద్యార్థులకు మొక్కలు అందజేస్తున్న ఉపాధ్యాయులు, నిర్వాహకులు

కందుకూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విష్ణుప్రియ సూచించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నేదునూరు మోడల్ స్కూల్, పులిమామిడి జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్లాంట్స్ గివింగ్ డే నిర్వహించారు. విద్యార్థుల ద్వారా తల్లులకు పండ్ల మొక్కలు, తండ్రులకు నీడనిచ్చే మొక్కలను అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..రానున్న రోజుల్లో మొక్కలు పెంచకపోతే పర్యావరణం దెబ్బతిని మనుషుల మనుగడకే ప్రమాదం కానుందన్నారు. మొక్కల పెంపకాన్ని ఓ ఉద్యమంగా చేపట్టాలని కోరారు.

తిరగని కుమ్మరి‘చక్రం’

మట్టిపాత్రల స్థానంలో ప్లాస్టిక్ వస్తువులు

- కుమ్మరులకు భారంగా మారిన కుటుంబ పోషణ
- ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి

కేశంపేట: మట్టిని ముద్ద చేయగల చేతులు.. కుండలు, గిన్నెలు తయారీ నైపుణ్యాలు వారి సొంతం. ప్లాస్టిక్ వస్తువుల రాకతో మట్టి కళాకారులకు వెన్నుపోటు పొడిచినట్టయింది. తెలుగు సంప్రదాయాల్లో కీలక పాత్ర పోషించే మట్టికుండలు, మరియు మట్టి పాత్రల తయారీ వారి కులవృత్తికి, కళారూపానికి నిదర్శనం. కాలనుగుణంగా మట్టి ప్రాతల స్థానంలో ప్లాస్టిక్ వస్తువులు చేరడంతో వారికి ఉపాధి లేక కుమ్మరి చక్రాలు ముగబోయాయి.

తగ్గిన డిమాండ్

కుల వృత్తులకు ప్రత్యామ్నాయాలు రావడంతో కులవృత్తులనే నమ్ముకున్న వారికి ఉపాధి తగ్గింది. గతంలో చేతి వృత్తులకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో కులవృత్తులు చేసేవారికి చేతి నిండా పనులు, కడుపునిండా తిండితో కుటుంబ పోషణలో ఆర్థిక ఇబ్బందులు ఉండేవి కావు.

పట్నం బాట పట్టిన కులవృత్తిదారులు


గతంలో ఇంట్లో వంటింటి సామగ్రిలో మట్టి ప్రాతల వినియోగం అధికంగా ఉండేది. గ్రామాల్లో కుమ్మరి కులవృత్తిలోని వారంతా అదే వృత్తి పైన ఆధారపడి జీవించేవారు. మట్టి పాత్రలను కాల్చేందుకు బట్టీలు ఉండేవి. ప్రస్తుతం ప్లాస్టిక్, స్టీలు, ఇనుముతో తయారైన వస్తువులు వచ్చాయి. అవి తక్కువ ధరకే లభించడంతో వినియోగం విపరీతంగా పెరిగింది. గతంలో వేసవి వస్తే రంజన్‌లు వాడేవారు. రిఫ్రిజిరేటర్ల రాకతో వాడకం తగ్గింది. దీంతో కులవృత్తులను వదిలి పట్నం చేరకుని ప్రైవేట్ ఉద్యోగాల్లో బతుకీడుస్తున్నారు.

తయారీ ఇలా..

స్థానికంగా దొరికే మంచి ఒండ్రు మట్టిని తీసుకువచ్చి ఇంటి సమీపంలో నిల్వ చేసుకోవాలి. ఆ మట్టిని జల్లెడతో సన్నటి మట్టిని వేరు నీటితో కలిపి నానబెట్టాలి. మృదువుగా మారిన తర్వాత మట్టిని కుమ్మరి చక్రంపై పేరుస్తారు. ఆ చక్రాన్ని కర్ర సాయంతో తిప్పుతూ వారి కళకు పదును పెట్టి రకరకాల వస్తువులు తయారు చేస్తారు. ఇలా తయారు చేసిన కుండలు, పాత్రలు నాలుగు రోజులపాటు ఎండలో ఆరబెట్టిన తర్వాత బట్టీలోకాల్చుతారు. మంటకు బలంగా మారిన వాటిని విక్రయిస్తుంటారు.

ఆర్థికంగా సహకరించాలి

ఈ కులవృత్తి చేసే వారికి గిరాకీలు లేక కుటుంబ పోషణ భారంగా మారింది. రాజీవ్ యువ వికాసంలో కుమ్మరి కులస్తులకు ప్రత్యేక నిధులతో రుణాలను అందించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.


మట్టి పాత్రలు చేస్తున్న కులవృత్తిదారుడు

కుమ్మరి బంధు అందించాలి



మట్టి పాత్రల స్థానంలో ప్లాస్టిక్, స్టీలు వస్తువుల రాకతో కులవృత్తికి ఆదరణ తగ్గింది. ఉపాధి లేక చాలా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయి. కుమ్మరులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం కుమ్మరి బంధు పథకంను ప్రవేశపెట్టాలి. ప్రతీ ఒక్కరికి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలి.

– బాలరాజు, కొండారెడ్డిపల్లి

ఆదరణ కల్పించాలి



కుమ్మరి వృత్తి ద్వారా చేసే వస్తువులకు మార్కెట్లో డిమాండ్ తగ్గింది. మట్టి పాత్రల యొక్క అవశ్యకత గురించి ప్రభుత్వం ప్రచారం చేయాలి. కులవృత్తిలో ఉపాధి లేక ప్రైవేట్‌గా పనులు చేసుకుంటున్నాం. ప్రభుత్వం ముందుకు వచ్చి కులవృత్తులకు ఆదరణ కల్పించాలి.

– కుమ్మరి మహేశ్, పోమాల్‌పల్లి


షాద్‌నగర్: విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మున్సిపల్ అభివృద్ధికి చర్యలు

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని 9వ వార్డు రాజీవ్‌నగర్, వెంకటరమణ కాలనీల్లో ఉన్న పార్కుల అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కనీస మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తోందని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు బాబర్‌ఖాన్, చెన్నయ్య, రఘునాయక్, అప్పి, చంద్రశేఖర్, మంగులాల్ నాయక్, చింటు, మాధవులు, ఇబ్రహీం, ప్రవీణ్, అంజయ్య, బస్వం, ఖదీర్, నెహ్రూనాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సత్కారం

ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా సత్కరించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం బైపీసీలో ఆయేషా 430 మార్కులు, ఎంపీసీలో శ్రావణి 452 మార్కులు, హెచ్‌ఈసీలో శిరీష 477 మార్కులు, సీఈసీలో శివరామకృష్ణ 468 మార్కులు, ఒకేషనల్ కోర్సులో ఉత్తమ ఫలితాలు సాధించిన మానస, నికిత, శృతి, శైలజ, రజితలను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం కళాశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సర్వేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, నాయకులు సయ్యద్ సాధిక్, ఇబ్రహీం, విశ్వం, రాయికల్ శ్రీనివాస్, చంద్రశేఖర్, మంగులాల్, శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అశోక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విష్ణుసహస్రనామ పారాయణం ముగింపు

షాద్‌నగర్‌రూరల్: హాజిపల్లి రోడ్డులోని భవానీ సహిత సహస్ర లింగేశ్వర స్వామి ఆలయంలో 40 రోజులుగా విష్ణుసహస్ర నామ పారాయణం కొనసాగింది. ఈ పారాయణం ముగింపు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విశ్వం, చెన్నయ్య, బస్వం, కృష్ణారెడ్డి, ఇబ్రహీం, వాసు, మాధవులు, చంద్రశేఖర్, ప్రదీప్ పాల్గొన్నారు.


ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలపాలి

ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఈడీకి వినతి

చేవెళ్ల: హైదరాబాద్–బీజాపూర్ రహదారిపై ఆలూరు బస్‌స్టేజీ వద్ద ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలపాలని ఆర్టీసీ ఈడీని ఆలూరు బీజేపీ నాయకులు కోరారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలోని ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఈడీ కార్యాలయానికి వెళ్లి హైదరాబాద్ జోన్ ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లుకు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీ అందించిన సిఫారసు లెటర్‌ను అందజేశారు. దీంతో ఈడీ వెంటనే స్పందించి రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ ఆర్టీసీ ఆర్ఎంలను ఆలూరు స్టేజీ వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సమస్యపై స్పందించిన ఈడీకి, సహకరించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు వినతి

ఆలూరులో బీఎస్ఎన్ఎల్ టవర్‌ను ఏర్పాటు చేయాలని నగరంలోని బీఎస్ఎన్ఎల్ జీఎంను కలిసిన ఆలూరు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. బీఎస్ఎన్ఎల్ సేవల విస్తృతికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు స్పందించిన జీఎం గ్రామంలో అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని కోరినట్లు తెలిపారు. అధికారులతో మాట్లాడి అనువైన స్థలం ఉంటే టవర్ ఏర్పాటుకు సహకరిస్తామని చెప్పారన్నారు. వినతిపత్రాలు ఇచ్చిన వారిలో బీజేపీ ఆలూరు నాయకులు కృష్ణ, మోహన్, వెంకటేశ్, పూలుమామిడి మల్లేశ్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్లు, అధికారులకు కొత్త నంబర్లు

మొయినాబాద్: విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు మారాయి. గతంలో ఉన్న ఫోన్ నెంబర్ల స్థానంలో ప్రభుత్వం కొత్త నెంబర్లు కేటాయించింది. ఇబ్రహీంబాగ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్లలోని ఫోన్ నంబర్లు మారిన విషయాన్ని విద్యుత్ వినియోగదారులు, ప్రజలు గుర్తించాలని అధికారులు కోరారు.

సబ్‌స్టేషన్ల నంబర్లు

సబ్‌స్టేషన్	నంబర్
మొయినాబాద్	87124 69589
అజీజ్‌నగర్	87124 69592
అమ్డాపూర్	87124 69587
కేతిరెడ్డిపల్లి	87124 69590
కనకమామిడి	87124 69578
రెడ్డిపల్లి	87124 69591

విద్యుత్ అధికారుల కొత్త ఫోన్ నంబర్లు

డీఈ	ఇబ్రహీంబాగ్	87124 69551
ఏడీఏ	మొకిల	87124 69554
ఏఈ	మొయినాబాద్	87124 69559
ఏఈ	చిలుకూరు	87124 69565

ఇక్కడి రైతులకు సాయం చేయండి

మహేశ్వరం: మహేశ్వరం, కందుకూరు మండలాల రైతులకు రైతు భరోసా అందజేయాలని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య కోరారు. శుక్రవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంత రైతులు ఎక్కువగా సాగుపైనే ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారని ప్రభుత్వం పునరాలోచించి వారికి పెట్టుబడి సాయం అందజేయాలని మంత్రిని కోరారు. దీనికి స్పందించిన మంత్రి.. ఉన్నతాధికారులతో మాట్లాడి భరోసా నిధులు విడుదల చేస్తామని హామీనిచ్చారు.

విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి


అమ్డాపూర్‌లో పుస్తకాలు పంపిణీ చేస్తున్న సీఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు

సీఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సంతోశ్

మొయినాబాద్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నతంగా అభివృద్ధి చెందాలని సీఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సంతోశ్, అమ్డాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సీఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు ఉపాధ్యాయులతో కలిసి మండల పరిధిలోని అమ్డాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం యూనిఫాం, మధ్యాహ్న భోజనం, రీడింగ్ బుక్స్ అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కైసర్ అహ్మద్, వినోద్‌కుమార్, ఆశ వర్కర్ రజనీ, సంస్థ ప్రతినిధులు నందు, ఆంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో ముగిసిన రెవెన్యూ సదస్సులు

చివరి రోజు 43 ఫిర్యాదులు

చేవెళ్ల: భూ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు శుక్రవారంతో ముగిసాయి. చివరి రోజు హస్తేపూర్ కిష్టాపూర్, బస్తేపూర్, మిర్జాగూడ గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో 43 ఫిర్యాదులు అందినట్లు తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు.

36 గ్రామాల్లో 1,012 ఫిర్యాదులు

మండలంలో ఈ నెల 3వ నుంచి 20వ తేదీ వరకు 36 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో మొత్తం 1,012 ఫిర్యాదులు అందాయని చెప్పారు. మిస్సింగ్ సర్వేనెంబర్‌కు సంబంధించి 542, పెండింగ్ మ్యుటేషన్, కోర్టు ఆర్డర్‌కు సంబంధించి 48, డీఎస్ పెండింగ్ 153 ఫిర్యాదులు రాగా..విస్తీర్ణం కరెక్షన్‌కు 37, పేర్లు తప్పులు, మిస్సింగ్‌కు సంబంధించి 74, ప్రొహిబిటేడ్‌కు సంబంధించి 57,అసైన్డ్ భూమికి సంబంధించి ఒకటి, ఓఆర్‌సీపై నాలుగు, సక్సేషన్ 39, ఆక్రమణలకు సంబంధించి తొమ్మిది, ఇతర సమస్యలపై 24 ఫిర్యాదులు అందాయని వివరించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

మొయినాబాద్ రూరల్: రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతున్నాయని మండల డిప్యూటీ తహసీల్దార్ వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కాశింబౌలి, నదీమ్ నగర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ గ్రామాల్లో 14 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పెంటారెడ్డి, రైతులు బుచ్చిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


చేవెళ్ల: బస్తేపూర్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు


కేశంపేట: సంగెంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న అధికారులు

కేశంపేట పరిధిలో 39 దరఖాస్తులు

కేశంపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులు శుక్రవారంతో ముగిశాయి. చివరి రోజు మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ, సంగెం గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భూ ససమ్యల పరిష్కారానికి 39 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. పాపిరెడ్డిగూడలో 21, సంగెంలో 18 దరఖాస్తులు అందాయని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ అజాంఅలీ, నాయబ్ తహసీల్దార్ గీత, ఆర్ఐలు చెన్నకేశవులు, నివేదిత, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఇబ్రహీం, లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి, నర్సింలు, ప్రభాకర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో హామీల అమలు

కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రూప్లానాయక్


లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రం అందజేస్తున్న రూప్లానాయక్

కేశంపేట: కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తోందని పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రూప్లానాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని బైర్కాన్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరైన ప్రొసీడింగ్స్ అందజేశారు. అనతరం రూప్లానాయక్ మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలకు మేలు చేకూరేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, అంజయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు మెడికల్ కిట్ల పంపిణీ


గర్భిణులకు కిట్లు అందజేస్తున్న నాయకులు

ఆమనగల్లు: ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సమకూర్చిన మెడికల్ కిట్లను శుక్రవారం పట్టణంలోని గ్రంథాలయం ఎదుట ట్రస్టు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, ఆశ కార్యకర్తలు కలిసి గర్భిణులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్యానాయక్, ట్రస్టు సభ్యులు జగన్, నాయకులు గణేశ్, దేవేందర్, శివ, గిరి, శ్రీశైలం, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాల పెంపు అవసరం


విద్యార్థులకు అవార్డులు అందజేస్తున్న ఎంపీడీఓ అపర్ణ, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్

- షాబాద్ ఎంపీడీఓ అపర్ణ, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్

షాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని షాబాద్ ఎంపీడీఓ అపర్ణ, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం షాబాద్‌లో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రగతి మండల ఎడ్యుకేషన్ అవార్డ్స్–2025 కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని ఎనిమిది జెడ్పీహెచ్ఎస్, ఎంజేపీ, కేజీబీవీ, మోడల్ పాఠశాలల నుంచి 10వ తరగతిలో 450కి పైన మార్కులు సాధించిన 107 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు, పుస్తకాలు, బ్యాగ్స్ అందజేశారు. 143 బాలికలకు ప్రోత్సాహకాలు అందజేశారు. ప్రగతి వెల్ఫేర్ సొసైటీ అందిస్తున్న రూ.లక్ష స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన సాయిసిరి, మణికంఠ, జాహ్నవి, సమతలను అభినందిచారు. మండల విన్నర్‌గా గుర్తింపు పొందిన ఎంజేపీ గర్ల్ షాబాద్ స్కూల్ ప్రిన్సిపాల్ శివరంజనికి సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సంస్థ ప్రతినిధులు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ సంస్థ సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ మురళీ కృష్ణ, సంస్థ ప్రతినిధులు కార్తీక్, ప్రగతి, తులసి, శ్రుతి, శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలతో పేదలకు మేలు

మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య

చేవెళ్ల: ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు చేకూరుతుందని రావులపల్లి మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య అన్నారు. శుక్రవారం రావులపల్లిలో మలక్‌పేట్ యశోద ఆస్పత్రి సహకారంతో మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన 133 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాంచంద్రయ్య, నరేందర్ మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. వైద్యశిబిరం ఏర్పాటుకు సహకరించిన యశోద ఆస్పత్రి వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రావ్య, సింధు, రియోరెడ్డి, రావులపల్లి నాయకులు నాగిరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, కుమార్, సత్యనారాయణ, హన్మంత్‌రెడ్డి,యాదయ్య పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు